పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 18, 2018.

## ఏజెన్సీ లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించాలి.

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

రాష్ట్రప్రభుత్వం పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యత కలిగి పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగించేదిగా ఉండాలని కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. విద్యాశాఖ , సర్వ శిక్షాభియాన్‌లపై జరిగిన సమీక్షలో కలక్టరు మాట్లాడుతూ ఈ పథకం అమలు లో ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మధ్యాహ్న భోజనంలో సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు తమ పర్యటన లో స్వయంగా పాల్గొని విద్యార్ధులతో మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా మధ్యహ్న భోజనంలో పాల్గొని నాణ్యతను పరిశీలించాలన్నారు. దేవీపట్నం, అడ్డతీగల , మారేడుమిల్లి మండలాల్లో పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాల్లో విద్యార్ధుల నమోదును పెంచాలని కూడా కలక్టర్ సూచించారు. పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుశక్తి, టాయిలెట్స్ కలిగి ఉండాలని, అదే విధంగా స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు జరపాలని కలక్టరు సూచించారు.

ఈ సమావేశంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఇఓ ఎస్.అబ్రహం, ఎస్ఎస్ఏ పిఓ ఎం .శేషగిరి తదితరులు పాల్గొన్నారు.